స్తున్న కొడుకు పంచన ముద్దుకృష్ణయ్యగారి జిహ్వ రోజురోజుకూ చచ్చి పోతోందని ఆవిడకు తెలుసును. కాని, ఏంచేయటం?

ఇన్నాళ్ళకయినా మళ్ళీ ఈ రకంగా చేసి భర్తకు వడ్డించ గలుగుతున్నందుకు గుండెలనిండా తృప్తిగా అనిపించింది ఆవిడకు.

వంటింటిలో పీటవాల్చి, ఆకువేసి మంచినీళ్ళ చెంబు, గ్లాసు సర్దరు ఆవిడ.

"లేచి, కాళ్ళు కడుక్కోండి." అంటూ వంటింటిలోంచే కేక పెట్టేరు. ఎప్పటికీ భర్తనుండి సమాధానం రాకపోయేసరికి పీధి వరండాలోకి ఆత్రుతగా వచ్చేరు.

వరండాలో పడక్కుర్చీలో ముద్దుకృష్ణయ్యగారు పడుకుని వున్నారు ఆయన కళ్ళు మూతలుపడి వున్నాయి.

* * *

"శ్రాద్ధార్థా సంపాదితా పదార్థాం.... దేశతః కాలతశ్చ.... శ్రాద్ధ యోగ్యం ముఖ్యా...." పురోహితుడు మంత్రం చదువుతున్నాడు.

రఘు నిష్ఠతో తద్దినం పెడుతున్నాడు.

బ్రాహ్మణిద్దరు తద్దినపు భోక్తలుగా ఒకరు ఉత్తర దిక్కుకు మరొకరు తూర్పు దిక్కుకు అభిముఖులయి కూర్చుని ఉన్నారు.

"బాబూ! ఈ "కూర్చ" తో ఉదకం భోక్త చేతులమీద కొట్టి, తరువాత ఈ దర్భతో కలిపి నువ్వులు వారి విస్తరి దగ్గర ధారపొయ్యి. ధార పడేటప్పుడు కుడిచేతి బొటనవేలు కుడిపక్కగా వంచి ధారపొయ్యాలి!" అంటూ వివరణ ఇస్తున్నాడు పురోహితుడు.

"రఘు "స్వాగతం" అంటూ పితృదేవతల్ని ఆహ్వానించేడు.

పురోహితుడు వల్లిస్తున్న మంత్రం ఆపి భోక్తలవంక చూస్తూ "అయ్యా! వీరి తండ్రిగారు ముద్దుకృష్ణయ్యగారు మంచి భోజనప్రియులు. మీరు కడుపునిండా హాయిగా తృప్తిగా తినండి! ప్రస్తుతం వారి తండ్రి

